సాక్షి
తిరుపతి
ఆదివారం । 22 । డిసెంబర్ । 2024



ఈఎస్ఐ ఆస్పత్రి తనిఖీ

తిరుపతిలోని ఈఎస్ఐ ఆస్పత్రిని ఏపీ ఇన్సూరెన్స్ సర్వీసెస్ శాఖ డైరెక్టర్ శనివారం తనిఖీ చేశారు. - 8లో



ఎమ్మెల్యే నాని ఫ్యాక్షన్ సంస్కృతి

చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే నాని ఫ్యాక్షన్ సంస్కృతికి బీజం వేశారని తుడా మాజీ చైర్మన్ ఆరోపించారు. - 8లో



అగ్ని ప్రమాదం

నాయుడుపేట పట్టణంలోని ఓ వాటర్ సర్వీస్ సెంటర్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. - 8లో

న్యూస్‌రీల్

నేడు స్పెల్‌బీ సెమీఫైనల్స్

తిరుపతి ఎడ్యుకేషన్ : సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో స్పెల్‌బీ సెమీఫైనల్స్ (మూడవ రౌండ్) పరీక్షను తిరుపతి జీవకోనలోని విశ్వం హైస్కూల్‌లో ఆదివారం ఉదయం 10గంటల నుంచి నాలుగు కేటగిరిలో నిర్వహించనున్నట్లు సాక్షి ఈవెంట్స్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ తెలిపారు. ఇదివరకు పాఠశాల, జిల్లా స్థాయిలో నిర్వహించిన స్పెల్‌బీ పోటీల్లో ప్రతిభ చూపి సెమీఫైనల్స్‌కు అర్హత సాధించిన తిరుపతి, వైఎస్సార్ కడప, ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు జిల్లాల విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవ్వాలన్నారు. ఉదయం 10గంటలకు కేటగిరి-1, 11గంటలకు కేటగిరి-2, మధ్యాహ్నం 12గంటలకు కేటగిరి-3, ఒంటి గంటకు కేటగిరి-4 విభాగాల్లో పరీక్ష జరుగుతుందన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా వారి స్కూల్ యూనిఫాం, స్కూల్ ఐడీ కార్డుతో పాటు పెన్ను, పెన్సిళ్లు, రైటింగ్ ప్యాడ్‌తో పరీక్ష సమయానికి ముందే చేరుకోవాలని ఆయన సూచించారు.

10న వైకుంఠ ఏకాదశి పూజలు



శ్రీనివాసమంగాపురం ఆలయం

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జనవరి 10న వైకుంఠ ఏకాదశి, 11న వైకుంఠ ద్వాదశి పర్వదినాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు, పూజలు నిర్వహించనున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. ఈ రెండు పర్వదినాలను పురస్కరించుకుని టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆలయంలో ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

బంగారు కొండలు!

- 14 మంది గురుకుల విద్యార్థినులకు బంగారు పతకాలు



విద్యార్థినులకు బంగారు పతాకాలు, పత్రాలు అందించి సత్కారిస్తున్న ప్రిన్సిపల్

నాయుడుపేటటౌన్: మండల పరిధిలోని బిరదవాడ గ్రామ సమీపంలో ఉన్న పుదూరు బాలికల గురుకులంలోని విద్యార్థినులు 14 మంది నేషనల్ హ్యాండ్ రైటింగ్ ఒలింపియాడ్ పరీక్షల్లో బంగారు పతాకాలు సాధించినట్లు ప్రిన్సిపల్ రూత్‌రమోల తెలిపారు. సెప్టెంబర్ 20వ తేదీన గురుకులంలో జరిగిన నేషనల్ హ్యాండ్ రైటింగ్ ఒలింపియాడ్ పరీక్షల్లో 138 మంది విద్యార్థినులు పాల్గొన్నారని తెలిపారు. అందులో శనివారం వెలువడిన ఫలితాల్లో గురుకులానికి చెందిన 14 మందికి బంగారు పతాకాలు వచ్చాయని వెల్లడించారు. ఈ మేరకు ప్రిన్సిపల్ విద్యార్థినులను, పరీక్షల కో-ఆర్డినేటర్‌లు చంద్రలీల, స్వర్ణలత, సరితను ప్రత్యేకంగా అభినందించారు.

శ్రీవారి దర్శనానికి 10 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉన్నాయి. శనివారం అర్ధరాత్రి వరకు 65,299 మంది స్వామివారిని దర్శించుకోగా 20,297 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.75 కోట్లు సమర్పించారు. టైం స్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 10 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

జిల్లాలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీలకతీతంగా పేదలు, సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన వారు, కార్యకర్తలు, నేతలు కేక్‌లు కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. తమ అభిమాన నేత పుట్టిన రోజును పురస్కరించుకుని పలువురు రక్తదానం చేశారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు.

తిరుపతిలో అంబరాన్ని అంటిన జగనన్న జన్మదిన సంబరం



జగనోత్సవం!

- వాడవాడలా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు
- మిన్నంటిన సేవా కార్యక్రమాలు
- కేక్‌లు కట్‌చేసి సంబరాలు చేసుకున్న కార్యకర్తలు

తిరుపతి అర్బన్: జిల్లాలో శనివారం జ'గ'నోత్సవంలో అభిమానులు, కార్యకర్తలు మునిగితేలారు. ఊరూవాడా తమ అభిమాన నాయకుడు, మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పండుగలా నిర్వహించారు. కేక్‌లు కట్‌చేయడం, పేదలకు అన్నదానం, రోగులకు పండ్లు పంపిణీ, రక్తదానం లాంటి సేవా కార్యక్రమాల్లో మునిగితేలారు.



పులిబోనుపల్లిలో చీరలు పంపిణీ చేస్తున్న తుడా మాజీ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- తిరుపతి నగరంలోని తిరుమల బైపాస్ రోడ్డు పరిధిలో ఓ కల్యాణ మండపంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి నేతృత్వంలో ఏర్పాట్లు చేపట్టారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ మద్దిల గురుమూర్తి, మాజీ మంత్రి ఆర్కే రోజా, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, మేయర్ డాక్టర్ శిరీషాతోపాటు పార్టీ నేతలు పాల్గొన్నారు. 500 మంది రక్తదానం చేశారు. 700 మందికి పైగా అన్నదానం చేశారు. తిరుపతి టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, పార్టీ సీనియర్ నేతలు పెంచులయ్య, మల్లం రవిచంద్రారెడ్డి, ఎస్‌కే.బాబు, బొమ్మగుంట రవి పాల్గొన్నారు.



ఎస్వీయూ వద్ద కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ విద్యార్థి సంఘం నాయకులు హరిప్రసాద్



- చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నేతృత్వంలో కేక్ కట్‌చేశారు. తిరుపతి రూరల్ పరిధిలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అన్నదానం చేపట్టారు. చిన్నగొట్టిగల్లు, రామచంద్రాపురం, పాకాల, ఎర్రావారిపాళెం, చంద్రగిరి మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు.

యుద్ధ వీరుడు వైఎస్ జగన్



తిరుపతి: మాట్లాడుతున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి, వేదికపై మాజీ మంత్రి ఆర్కే రోజా, ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, మేయర్ శిరీషా, తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి

సాక్షి ప్రతినిధి, తిరుపతి: యుద్ధవీరుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తిరుపతి, చిత్తూరు జిల్లాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా తిరుపతి నగరంలోని ఓ కల్యాణ మండపంలో నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూమన మాట్లాడుతూ.. పోరాటాలుతో పుట్టింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. గత ఐదేళ్లలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మూడున్నర లక్షల కోట్లు నేరుగా ప్రజలుకు అందించారని గుర్తుచేశారు. మోసంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ధ్వజమెత్తారు. 2019 ఎన్నికల్లో ఓడి పోయి, మూడేళ్ల వరకు చంద్రబాబు ప్రజల్లోకి రాలేక పోయారని గుర్తుచేశారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఓటమి తర్వాత 15 రోజుల్లోనే ఢిల్లీ నడి వీధుల్లో పోరాటం చేశారని తెలిపారు.

సాంకేతికంగా ఓడిపోయాం.. నైతికంగా గెలిచాం

రాష్ట్రంలో తమ పార్టీ సాంకేతికంగా ఓడిపోయినా.. నైతికంగా గెలిచామని తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి స్పష్టం చేశారు. బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నామని వెల్లడించారు. ఇదే అంశంపై ఈ రోజు దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోందన్నారు.

ప్రజలు పూర్తిగా విసిగిపోయారు

ఈ ఆరునెలల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు విసిగి పోయారని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. సూపర్‌సిక్స్ హామీలు ఎక్కడా అమలు కావడం లేదన్నారు.

దేశానికే ఆదర్శం వైఎస్ జగన్ పాలన

గత ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ పాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందని తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష పేర్కొన్నారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రచారం చేసుకోవడంలో మనం వెనుకబడి పోయామన్నారు. నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్లతో భూముల విలువ పది రెట్లు పెరిగిందన్నారు.

అభివృద్ధి అడుగడుగునా కనిపిస్తోంది

వైఎస్సార్‌సీపీ హయాంలో చేసిన అభివృద్ధి తిరుపతిలో అడుగడుగునా కనిపిస్తోందని నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయరెడ్డి వివరించారు. సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్‌లో భాగంగా ఉచిత బస్సు అన్నారు, ఇప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో తిరుపతిలో డబుల్ డెక్కర్ బస్సు ఉచితంగా అందుబాటులోకి తీసుకొచ్చామని, దానిని ఇప్పుడు ఒక మూలన పడేశారని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో తిరుపతి నగరంలో ఇంతటి అభివృద్ధి ఎక్కడా జరగలేదన్నారు.



- సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని నారాయణవనం, సత్యవేడు, వరదయ్యపాళెం, బీఎస్ కండ్రిగ మండల కేంద్రాల్లో పార్టీ సమన్వయకర్త నూకతోట రాజేష్ పాల్గొన్నారు. కేవీబీపురం, పిచ్చాటూరు, నాగలాపురం మండల కేంద్రాల్లో పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేశారు.



- గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ మురళీధర్ నేతృత్వంలో గూడూరు పట్టణం బనిగాని సాహెబ్ పేటలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బిస్కెట్లు, పాలు పంపిణీ చేశారు. చిట్టమూరు మండల కేంద్రంలో కేక్ కట్‌చేశారు.

- సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య నేతృత్వంలో నాయుడుపేట, పెళ్లకూరు మండల కేంద్రాల్లో కేక్ కట్‌చేసి, పేదలకు అన్నదానం నిర్వహించారు. సూళ్లూరుపేట, దొరవారిసత్రం, ఓజిలి మండల కేంద్రాల్లో నేతలు, పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.



రక్తదానం చేస్తున్న భూమన అభినయ్‌రెడ్డి



చిల్లకూరులో కేక్ తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి



తిరుపతి రూరల్ యువజన విభాగం ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

జగనన్న కటౌట్ చూసినా భయమేనా?

కూటమి నేతలు ఇన్నాళ్లూ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని చూస్తే భయపడ్డారు.. ఇప్పుడు వైఎస్ జగన్ కటౌట్‌ని చూసినా భయపడుతున్నారని మాజీ మంత్రి ఆర్కే.రోజా ఎద్దేవాచేశారు. అధికారులను అడ్డం పెట్టుకుని ఆయన పుట్టిన రోజు వేడుకలను అడ్డుకున్నారని ఆరోపించారు. తిరుపతిలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఆమె కూటమి నేతల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఆస్తులు ధ్వంసం చేసినా.. వేధింపులకు గురిచేసినా వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని హెచ్చరించారు. కూటమి నేతలు ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసి గెలిచారని విమర్శించారు. అధికార పార్టీపై నెల రోజులుకే వ్యతిరేకత మొదలైందన్నారు. జగనన్న నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాటం చేద్దామని నాయకులకు పిలుపునిచ్చారు. తాను అవినీతికి పాల్పడ్డానని చెబుతున్న వారికి ఆమె సవాల్ విసిరారు. తాను అవినీతికి పాల్పడి ఉంటే.. ఇప్పుడు అధికారం మీ చేతుల్లోనే ఉందని.. తాను చేసిన తప్పు ఏంటో నిరూపించాలని డిమాండ్ చేశారు. అబద్ధపు హామీలు ఇచ్చి కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. తిరుపతిలో పబ్‌లు పెట్టి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు.




శ్రీకాళహస్తి : రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఆలయ మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు

- శ్రీకాళహస్తి పట్టణం, సినిమా వీధిలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద శ్రీకాళహస్తీశ్వరాలయ మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు నేతృత్వంలో పేదలకు అన్నదానం చేశారు. సంచారజాతుల వారికి ప్లేట్లు పంపిణీ చేశారు. పార్టీ సీనియర్ నేతలు ఉన్నం వాసుదేవనాయుడు, వయ్యాల కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చంద్రయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఏర్పేడు మండల కేంద్రంలో పార్టీ నేతలు కూనాటి రమణయ్య యాదవ్ నేతృత్వంలో అన్నదానం చేశారు. రేణిగుంట మండలంలోని అక్షయపాత్ర వద్ద అన్నదానంతోపాటు కేక్ కట్‌చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ పాల్గొన్నారు.



సైదాపురం: రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న నేదురుమల్లి

- వెంకటగిరి నియోజకవర్గం సైదాపురంతోపాటు అదే మండలంలోని మర్లపూడి వద్ద పార్టీ సమన్వయకర్త నేదురుమల్లి రామకుమార్‌రెడ్డి నేతృత్వంలో 200 మంది రక్తదానం చేశారు. అలాగే 1000 మందికి అన్నదానం చేశారు. మండల కన్వీనర్ రవికుమార్ యాదవ్, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరాజు, చీర్ల బ్రదర్స్ వెంకటరెడ్డి, భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేశారు. డక్కిలి, బాలాయపల్లి, రాపూరు, కలువాయి, వెంకటగిరి మండల కేంద్రాల్లో కేక్‌లు కట్‌చేశారు.



రేణిగుంట మండలం కుర్రకాల్వలో కూల్చేసిన పేదల ఇళ్లు

ఆశలు కూల్చి.. కన్నీళ్లు మిగిల్చి!

రేణిగుంట: పేదల ఆశల సౌధాలు కూల్చేశారు. రెక్కల కష్టంతో నిర్మించుకున్న పేదల ఇళ్లపై కక్షగట్టారు. అక్రమకట్టడాల నెపంతో అధికారులు నేలమట్టం చేశారు. ఆశల పొదరిల్లు పై పైశాచికాన్ని ప్రదర్శించి కోలుకోలేని దెబ్బ కొట్టారు. దీంతో బాధితుల ఆక్రందనలు అరణ్య రోదనగా మిగిలాయి. రేణిగుంట మండలం, చెంగారెడ్డిపల్లి, కుర్రకాల్వ, సూరప్పకసం గ్రామాల్లో శనివారం తెల్లవారుజామున రెవెన్యూ అధికారులు పోలీసు బలగాల భద్రత నడుమ 144 ఇళ్లను జేసీబీల సాయంతో కూలదోశారు. ఇందులో చెంగారెడ్డిపల్లిలో గుంట పోరంబోకు స్థలంలో అక్రమ ఇళ్లు కట్టారని 120 ఇళ్లను, కుర్రకాల్వలో వాగు పోరంబోకు స్థలంలోఅంబేడ్కర్ భవన్‌తో సహా 22 ఇళ్లను నేలమట్టం చేశారు. సూరప్పకసంలో రెండు ఇళ్లు కూల్చేశారు. ఇందులో 90 శాతం మంది బాధితులు ఎస్సీ, ఎస్టీలే కావడంతో విశేషం.

పేదల ఇళ్లపై ప్రతాపం ఎందుకు?

శ్రీకాళహస్తి: పేదల ఇళ్లపై స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రతాపం చూపడం దారుణమని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ధ్వజమెత్తారు. శ్రీకాళహస్తి పట్టణంలో 176కి పైగా ఇళ్లు, రేణిగుంట మండలం, చెంగారెడ్డిపల్లిలో 120, కుర్రకాలువలో 22, సూరప్పకశంలో రెండు ఇళ్లను కూల్చివేసినట్టు తెలిపారు. ఆరు నెలల్లో మొత్తం 400 ఇళ్లను కూల్చేశారని పేర్కొన్నారు.

పేదలపైనా మీ ప్రతాపం



దళిత, గిరిజనులు రోజువారీ కూలి చేసుకొని జీవిస్తూ ఉండేందుకు ఇల్లు లేక అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్నారు. అక్రమ నిర్మాణాల పేరుతో రెవెన్యూ అధికారులు పెద్దలను వదిలిపెట్టి పేదలపై ప్రతాపం చూపడం దారుణం.
-హరినాథ్, ఏపీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

ఇది భావ్యం కాదు



అర్ధరాత్రి రెవెన్యూ, పోలీస్ సిబ్బందిని పంపించి మేము కట్టుకొని ఉంటున్న ఇళ్లను పడగొట్టడం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి భావ్యం కాదు. ఎన్నికల ప్రచారంలో మీరు ఉంటున్న ఇళ్లకు పట్టాలు ఇస్తానని నమ్మబలికి ఓట్లు వేయించుకొని ఇప్పుడు మా ఇళ్లను కులదోశారు.
-మునిలక్ష్మి, కుర్రకాలువ దళితవాడ

దళితులమనే చిన్నచూపు



దళితులు ఏమీ చేసుకోలేరనేగా చిన్న చూపు చూసి అర్ధరాత్రి సమయంలో మా ఇళ్లను పడగొట్టారు. దళితుల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన విషయాన్ని ఆరు నెలల్లోనే మర్చిపోతే ఎలా సుధీర్‌రెడ్డి గారు..?
-పావని, కుర్రకాలువ దళితవాడ

దారుణం



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నిలయంగా ఉన్న ఇంటిని అర్ధరాత్రి రెవెన్యూ, పోలీస్ అధికారులు కక్షగట్టి కూలదోయడం దారుణం. మీరు పేదవారికి మేలు చేయకపోయినా పర్వాలేదు గానీ ఇలా కీడు చేయడం తగదు.
-నాగరాజు, ఆదర్శ మాలల ఐక్యవేదిక అధ్యక్షుడు

రెవెన్యూ అనుమతితోనే ఇల్లు నిర్మించుకున్నాం



చెంగారెడ్డిపల్లిలోని ఎస్టీ కాలనీలో నివసిస్తున్న మేము 2009 నుంచి ఇంటి స్థలాల కోసం పోరాడుతున్నాం. 2022లో నెలరోజుల పాటు టెంట్లు వేసుకొని ఇళ్ల స్థలాల కోసం నిరసన తెలిపాం. అప్పటి రెవెన్యూ అధికారుల అనుమతితోనే ఎస్టీల మందరం ఇళ్లు నిర్మించుకొని ఉన్నాం.
-సంపూర్ణమ్మ, చెంగారెడ్డిపల్లి ఎస్టీ కాలనీ

స్వాగత శుభాకాంక్షలు
Apollo SPECIALITY HOSPITALS NELLORE



ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ వైద్య నిపుణులు
డా॥ నితీష్ పగడాల
MBBS, MS (Gen Surg) (JIPMER)
Mch (Surgical Gastroenterology (SVIMS)
Fellow in HPB Surgery (JIPMER)
Consultant Surgical Gastroenterology
GI Onco Surgery & Advanced Laparoscopic Surgery

ప్రత్యేకతలు
- గాల్‌బ్లాడర్ మరియు బైల్ డక్ట్ రాళ్ళు
- జీర్ణకోశ క్యాన్సర్ చికిత్సలు
- లివర్ సమస్యలు
- గాల్‌బ్లాడర్ క్యాన్సర్
- కొలొరెక్టల్ క్యాన్సర్
- హెర్నియా (Laparoscopic Hernia Surgery)
- అడ్వాన్స్ ల్యాపరోస్కోపీ
- అన్ని ఉదర సబంధిత ఎమర్జెన్సీ శస్త్రచికిత్సలు (Including Abdominal Trauma)
- పైల్స్, ఫిస్టులా మరియు ఫిషర్ కు సంబంధించిన శస్త్రచికిత్సలు
- ప్యాన్‌క్రియాస్ సమస్యలు: ప్యాన్‌క్రియాటైటిస్ మరియు క్యాన్సర్‌కు సంబంధించిన శస్త్ర చికిత్సలు.

అపాయింట్‌మెంట్స్ కొరకు సంప్రదించండి.
అపోలో స్పెషాలిటీ హాస్పిటల్స్
ముత్తుకూరు రోడ్, నెల్లూరు. Ph: : 0861-666 7 333, 235 8 333

క్లుప్తంగా

కవితా శీర్షికలకు ఆహ్వానం

తిరుపతి సిటీ: ప్రతిభగల రచయితలను ప్రోత్సహించే విధంగా గత 17 ఏళ్లుగా నిర్వహిస్తున్న కొలకలూరి సాహిత్య పురస్కారాల ఎంపిక ప్రక్రియకు కవితా శీర్షికలను ఆహ్వానిస్తున్నట్లు మహిళావర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ కొలకలూరి మధుజ్యోతి తెలిపారు. ప్రధానంగా మూడు విభాగాలలో పురస్కారాలను అందిస్తున్నామని, కవిత్యంలో ఆసక్తిగల శీర్షికకు కొలకలూరి భాగీరథీ కవిత్య పురస్కారం, నాటక విభాగంలో కొలకలూరి విశ్రాంతమ్మ నాటక పురస్కారం, పరిశోధన విభాగంలో కొలకలూరి రామయ్య పరిశోధన పురస్కారం ఉంటుందని వెల్లడించారు. ఆసక్తిగలవారు జనవరి 15లోపు తమ శీర్షిక, గ్రంథాలను పంపాల్సి ఉంటుందని తెలిపారు. పంపాల్సిన చిరునామా, కొలకలూరి మధుజ్యోతి, ఫోన్ నంబర్ 9441923172, తెలుగు విభాగ అధ్యక్షులు, పద్మావతి మహిళా వర్సిటీ, తిరుపతి-517502 అడ్రస్‌కు పంపాలని, అలాగే పరిశోధనకు సంబంధించిన గ్రంథాలు ప్రొఫెసర్ కొలకలూరి సుమకిరణ్, ఫోన్ నంబర్ 9963564664, ఇంగ్లిష్ విభాగం, ఎస్వీ యూనివర్సిటీ, తిరుపతి-5171502 చిరునామాకు పంపాలని కోరారు.

బదిలీలకు రాజకీయరంగు


డాక్టర్ బాలకృష్ణనాయక్, నూతన డీఎంహెచ్‌ఓ, తిరుపతి

తిరుపతి తుడా: రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో ప్రభుత్వం శనివారం బదిలీలు చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన జిల్లా స్థాయి రీజినల్ స్థాయి అధికారులపై కక్ష సాధింపు ధోరణితో సుదూర ప్రాంతాలకు బదిలీ చేసింది. రాజకీయ పలుకుబడి, అధిక మొత్తంలో మామూలు ఇచ్చుకున్న వారికి స్థానికంగానే అందలం ఎక్కించింది. ఈ క్రమంలోనే తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిగా పనిచేసిన డాక్టర్ శ్రీహరిని విశాఖపట్నం కేజీహెచ్ ఆస్పత్రి సీఎస్ఆర్ఎంఓగా బదిలీ చేశారు. కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలని ఆయన విన్నవించినా ప్రభుత్వం కనికరం చూపలేదు. ఆయన స్థానంలో నగిరి ఏరియా ఆస్పత్రిలో సివిల్ సర్జన్‌గా పనిచేస్తున్న డాక్టర్ వీ.బాలకృష్ణనాయక్‌ను డీఎంహెచ్ఓగా పోస్టింగ్ ఇచ్చారు. అలాగే చిత్తూరు డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రభావతిని అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరుకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. తిరుపతి జిల్లా అడిషనల్ డీఎంహెచ్ఓగా పనిచేస్తున్న డాక్టర్ డీటీ.సుధారాణిని చిత్తూరు జిల్లా డీఎంహెచ్ఓగా నియమించారు. సుదీర్ఘకాలంపాటు ఖాళీగా ఉన్న తిరుపతి రుయా సీఎస్ఆర్ఎంఓ పోస్టును భర్తీ చేశారు. శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో పనిచేస్తున్న డాక్టర్ సుబ్బలక్ష్మమ్మను రుయా సీఎస్ఆర్ఎంఓగా నియమించారు. ఎస్వీ మెడికల్ కళాశాలలో ఆర్ఎంఓగా పనిచేస్తున్న డాక్టర్ జి.రామాంజనేయులును వైఎస్సార్ కడప జిల్లా క్యాన్సర్ ఆస్పత్రి సీఎస్ఆర్ఎంఓగా బదిలీ చేశారు.

గంజాయి కేసులో ఏడుగురు అరెస్ట్

వెంకటగిరి(సైదాపురం): గంజాయి కేసులో వెంకటగిరి పట్టణానికి చెందిన ఏడుగురిని అరెస్టుచేసి కోర్టులో హాజరు పరిచినట్టు వెంకటగిరి సీఐ ఏవీ.రమణ తెలిపారు. శనివారం ఆయన ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. రైల్వేస్టేషన్ సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తుల వద్ద నుంచి రూ.2,46,400 విలువ గల 22 కిలోలకుపైగా గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. అలాగే నిందితులపై 11 మోటారు సైకిళ్లు, పది పాట్టేళ్ల చోరీ కేసు కూడా ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు నిందితులను కోర్టులో హాజరుపరిచినట్టు వెల్లడించారు.

జనవరిలో ఫ్లెమింగో ఫెస్టివల్స్


మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి అర్బన్: ఫ్లెమింగో ఫెస్టివల్స్‌ను వచ్చే ఏడాది జనవరి 10, 11, 12 తేదీల్లో నిర్వహించనున్నట్టు కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. ఆ మేరకు ఆయన కలెక్టరేట్‌లో శనివారం ఎస్పీ సుబ్బరాయుడుతో కలసి అధికారులతో సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ దీనిపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ ఫెస్టివల్స్‌ను శ్రీసిటీతోపాటు, బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ ముంబయి వారి భాగస్వామ్యంతో నిర్వహించనున్నట్టు వెల్లడించారు. నేలపట్టు పక్షుల అభయారణ్యం, అటకానికుప్ప, షార్ సమీప రహదారి వద్ద, బీవీపాళెం, పులికాట్ సరస్సు, సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీసిటీ ప్రాంతంలో ఫెస్టివల్స్ నిర్వహించనున్నట్టు వెల్లడించారు. సమావేశంలో కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, జూపార్క్ క్యూరేటర్ సెల్వం, పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణప్రసాద్, సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి, పర్యాటక శాఖ జిల్లా అధికారి జనార్దన్ రెడ్డి, ఏపీ టీడీసీ ఈఈ సుబ్రమణ్యం, డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు పాల్గొన్నారు.

తీర ప్రాంతాల్లో పటిష్ట భద్రత

సముద్రతీర ప్రాంతాల్లో పటిష్టమైన భద్రత కల్పించాలని కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో కోస్టల్ సెక్యూరిటీ కమిటీతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా కోస్టల్‌కి చెందిన దుగ్గిరాజుపట్నం పోలీస్ స్టేషన్‌లో మెరుగైన వసతులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉద్యోగుల ఖాళీలు ఉంటే భర్తీ చేసుకోవాలన్నారు. తూపిలిపాళెం, దుగ్గిరాజుపట్నం బీచ్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో క్రైం అదనపు ఎస్పీ నాగభూషణరావు, అదనపు ఎస్పీ కోస్టల్ సెక్యూరిటీ అధికారి మధుసూదన్‌రావు, కస్టమ్స్ ప్రివెంటీవ్ డివిజన్ తిరుపతి సూపరింటెండెంట్ శ్యాంసుందర్‌రెడ్డి, కోస్ట్ గార్డ్ అధికారి బేగ్, డీఎస్పీ గిరిధర్, మెరైన పోలీస్ అధికారులు మాలకొండయ్య, వేణుగోపాల్‌రెడ్డి, ఇండియన్ నేవీ కోస్టల్ సెక్యూరిటీ అధికారులు ప్రతాప్ రెడ్డి, మాయాన్క్ శర్మ, దుగ్గిరాజుపట్నం పోర్ట్ సీఐఎస్ఎఫ్ అధికారులు హాజరయ్యారు.

ఎమ్మెల్యే నాని ఫ్యాక్షన్ సంస్కృతి


ధ్వంసం చేసిన కంచెను పరిశీలిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- కంచెను పరిశీలించిన మోహిత్‌రెడ్డి
- సర్పంచ్ భూపాల్‌కు అండగా ఉంటామని హామీ

భాకరాపేట: చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే నాని ఫ్యాక్షన్ సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారని తుడా మాజీ చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి సర్పంచ్ సాకిరి భూపాల్‌కు చెందిన మామిడి తోటను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత సైన్యంలో 16 ఏళ్లు దేశం కోసం పని చేసి దేశభక్తిని చాటుకున్న సర్పంచ్ భూపాల్‌కు ప్రభుత్వం భూమి ఇస్తే ఆ భూమిలో మామిడి, టేకు, కొబ్బరి చెట్లు నాటుకున్నారని తెలిపారు. ఆ మొక్కలను ఎమ్మెల్యే నాని అనుచరులు నరికివేయడం దారుణమన్నారు. ఇలాంటి దురాగతాలను ప్రోత్సహించేవారికి పుట్టగతులు ఉండవన్నారు. ఎస్పీ చొరవ తీసుకుని ఇలాంటి దుశ్చర్యలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం భాకరాపేట సీఐ ఇమ్రాన్‌ఖాన్‌ను కలసి బాధితులకు న్యాయం చేయాల కోరారు. ఆయన వెంట ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సహదేవరెడ్డి, సర్పంచ్ సాకిరి భూపాల్, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని నిరసన



సూళ్లూరుపేటలో ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

సూళ్లూరుపేట: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.2,100 కోట్లు, వసతి దీవెన రూ.1,480 కోట్లను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆయన విద్యార్థులతో కలిసి సూళ్లూరుపేటలో ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. జీవో నంబర్ 77ను రద్దు చేయాలని కోరారు. ఫీజు చెల్లించని విద్యార్థులను పరీక్షలకు హాజరుకానివ్వని కళాశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. సూళ్లూరుపేట ఏరియా నాయకులు మునిశివ, కిరణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ ఆస్పత్రి తనిఖీ

తిరుపతి తుడా: నగరంలోని స్థానిక ఆర్సీ రోడ్‌లోని కార్మిక రాజ్య బీమా (ఈఎస్ఐ) ఆస్పత్రిని శనివారం ఆంధ్రప్రదేశ్ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ వీ.అంజినేయులు తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఇన్ పేషెంట్ వార్డులను తనిఖీ చేసి రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. సర్జికల్, ల్యాబ్ ఐటమ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వ వైద్య శాఖకు చెందిన ఏపీ ఎంఎస్ఐడీసీ సంస్థ నుంచి తెప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అనంతరం తమ సమస్యలు పరిష్కరించాలని సిబ్బంది ఆయనకు వినతి పత్రం అందజేశారు. తనిఖీలో ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ వీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


మనోజ్‌కుమార్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ

నాయుడుపేటటౌన్ : మండల పరిధిలోని తిమ్మాజి కండ్రిగ– చవివేంద్ర గ్రామాల సమీపంలో కూడలి వద్ద రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్ నడుపుతున్న బత్తల మనోజ్ కుమార్(27) మృతి చెందాడు. సీఐ బాబి తెలిపిన వివరాల మేరకు.. మేనకూరు వైపు నుంచి బైక్‌లో వస్తున్న మనోజ్‌కుమార్ ముందు వెళుతున్న కారును అధిగమించిబోయి అదుపు తప్పి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో మనోజ్ కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

తిరుచ్చిపై వెంకన్న విహారం


తిరుచ్చిపై ఊరేగుతున్న దేవదేవేరులు

చంద్రగిరి : శ్రీనివాసమంగాపురంలో వెలసిన శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారు శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చి వాహనంపై విహరించారు. వారపు ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామి, అమ్మవార్లకు కనుల పండువగా కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం ఊంజల్ సేవ జరిపించారు. అనంతరం సర్వాలంకార శోభితులైన దేవదేవేరులను తిరుచ్చిపై కొలువుదీర్చారు. నాలుగు మాడ వీధులలో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గోపీనాథ్, సూపరింటెండెంట్ వల్లంశెట్టి రమేష్ బాబు, ఆలయ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ పాల్గొన్నారు.

తప్పుడు కేసులు ఉపేక్షించం


మాట్లాడుతున్న నేదురమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి(సైదాపురం): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తే ఉపేక్షించేది లేదని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్త పేచీరాజ్ అరెస్టును నిరసిస్తూ వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలోని ఎన్‌జేఆర్ భవనంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. ఇంట్లో నిద్రిస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్త పేచీరాజ్‌ను ఎటువంటి సమాచారం లేకుండా తెల్లవారు జామున పోలీసులు అరెస్టుచేసినట్లు తెలిపారు. తప్పుచేసే ఏ ఒక్క అధికారిని కూడా వదిలిపెట్టబోయేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ సేతరాసిబాలయ్య, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, పోలేరమ్మతల్లి దేవస్థానం మాజీ చైర్మన్ పులి ప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్లు వహిద, కందాటి కళ్యాణి, నాయకులు చింతల శ్రీనివాసుల రెడ్డి, యస్దానిబాషా, రాజారెడ్డి, సతీష్ ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతపై అక్రమ కేసు

సాక్షి టాస్క్‌ఫోర్స్: వెంకటగిరి పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు తంగా పేచీరాజ్‌పై పోలీసులు అక్రమ కేసు బనాయించారు. వైఎస్సార్‌సీపీ బలోపేతానికి ఆయన చురుగ్గా వ్యవహరించారు. దీంతో రాజకీయ కక్ష సాధింపులో భాగంగా శనివారం తెల్లవారు జామున పేచీరాజ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు విషయంపై పలు నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు ఆయనను గంజాయి, దొంగతనాల కేసులో 5వ నిందితుడిగా చేర్చారు.

ఉద్యోగాల పేరిట మోసం


పోలీసుల అదుపులో వినోద్

నారాయణవనం: వివిధ కోర్టుల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని మభ్యపెట్టి మోసం చేసిన వినోద్ అలియాస్ దినేష్(23)ను అరెస్ట్ చేసి రిమాండ్‌పై కడప సెంట్రల్ జైలుకు తరలించినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నారాయణవనం నవసందులో నివాసముంటున్న వినోద్ జిల్లాలోని పలు కోర్టుల్లో ఉద్యోగాలు, కోర్టు ఆవరణలో క్యాంటీన్ నడుపుకోవడానికి పలువురు నుంచి సుమారు కోటి రూపాయలకుపైగా వసూలు చేశాడని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు వినోద్‌ను అరెస్ట్ చేసి పుత్తూరు జేఎఫ్ఎం కోర్టులో హాజరు పరిచామని పేర్కొన్నారు. వినోద్‌ను జుడీషియల్ రిమాండ్‌కు పంపడంతో కడప సెంట్రల్ జైలుకు తరలించినట్లు వెల్లడించారు.

సైబర్ సెక్యూరిటీపై అవగాహన



అతిథులను సత్కరిస్తున్న రిజిస్ట్రార్ భూపతినాయుడు, ప్రొఫెసర్లు

తిరుపతి సిటీ: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్(ఐఐపీఏ), ఎస్వీయూ డైరెక్టరేట్ ఆఫ్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం శ్రీనివాస ఆడిటోరియంలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన సైబర్ సెక్యూరిటీ నిపుణులు ఐల్ నరసింహారావు ప్రధాన వక్తగా విచ్చేసి స్మార్ట్ ఫోన్ల భద్రత, వాట్సాప్ వినియోగం, ఇమేజెస్, ఇతర యాప్‌లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వర్సిటీ రిజిస్ట్రార్ భూపతి నాయుడు, ప్రొఫెసర్ బీవీ మురళీధర్, ఐఐపీఏ చైర్మన్ ప్రొఫెసర్ టీ.లక్ష్మమ్మ, కార్యదర్శి ప్రొఫెసర్ డీ.కృష్ణమూర్తి, డాక్టర్ కల్యాణ్, ప్రొఫెసర్ చక్రవర్తి రాఘవన్, డాక్టర్ పీ.వివేక్ పాల్గొన్నారు .

రాజకీయ వేధింపులతోనే మణి ఆత్మహత్య

రేణిగుంట: తొట్టంబేడు మండలం, బోనుపల్లి గ్రామంలోని జలగం మణి అనే వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుడు రాజకీయ వేధింపులతోనే బలవన్మరణానికి పాల్పడ్డాడని ఆ పార్టీ చిత్తూరు, తిరుపతి జిల్లాల అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. బోనుపల్లికి చెందిన జలగం మణిని పోలీసులు రోజూ పోలీస్ స్టేషన్‌కి పిలిచి కొట్టి చిత్రహింసలు చేసినట్లు వారి కుటుంబసభ్యులు ఆవేదన చెందారన్నారు. బోనుపల్లి గ్రామానికి చెందిన భారతితో ఉన్న ఆస్తి తగాదాల కారణంగా ఆమె ఇచ్చిన ఫిర్యాదును సాకుగా తీసుకుని టీడీపీ నాయకులు రామానాయుడు, రవి, మరికొంతమంది కలిసి మణిని వేధించారని, అందుకు పోలీసుల సహకారం ఉండడం దారుణమన్నారు. టీడీపీ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని మృతుడు ఇల్లు ఖాళీ చేయమని బలవంత పెట్టటంతో అతను శుక్రవారం బలన్మరణానికి పాల్పడ్డారని తెలిపారు. శ్రీకాళహస్తి డీఎస్పీ టీడీపీ వాళ్లకు అనుకూలంగా పనిచేశారని అక్కడి గ్రామస్తులు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఈ చర్యలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.

వాటర్ సర్వీస్ సెంటర్‌లో అగ్ని ప్రమాదం

నాయుడుపేటటౌన్: పట్టణంలోని జాతీయ రహదారి కూడలి సమీపంలో ఉన్న వాటర్ సర్వీస్ సెంటర్‌లో శుక్రవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. యజమాని యాభవరెడ్డి శుక్రవారం రాత్రి దుకాణం మూసుకుని ఇంటికి వెళ్లాడు. అర్ధరాత్రి 12 గంటల తర్వాత దుకాణంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ.3 లక్షల విలువైన వస్తు సామగ్రి కాలిబూడిదైనట్టు బాధితుడు వాపోయాడు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
10th/Inter, BA, B.Com, B.Sc, BBA, BCA, B.Lis, MA, M.Com, M.Sc, MCA, MBA, M.Lis, Dip, B.Tech, M.Tech, M.Phil, Ph.D., BNYS, BPT. ✆ 90320 30124.

Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629

Real Estate

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 9946779955

FLAT FOR SALE
తిరుపతి టౌన్ శాంతినగర్ (ఖాదీకాలని) లోని పార్క్ రోడ్డు నందు ఉత్తరం వైపు 1100 sqft 2 BHK Flat అమ్మబడును గలదు సంప్రదించవలసిన నెం. 9959640006. No brokers.

HOUSE FOR SALE
తిరుపతిలో 2BHK(33 అం.లు) తూర్పు ఫేస్ గల ఇల్లు అమ్మబడును. 80 లక్షలు. మరియు తిరుపతిలో ప్లాట్లు కొనబడును, అమ్మబడును. సంప్ర: 94914 55233.

మదనపల్లి, నెహ్రూవీధి, శేషమహల్ థియేటర్ రోడ్డు ప్రక్కన, డో.నెం. 17/390-2-2-ఎ-1 ఇండిజ్యువల్ ఇల్లు అమ్మబడును. 8688838883, 9393359499.

ఖాదీ కాలనీ పార్క్ వెనుక 1780 Sft సైట్ లో 1436 Sft నిర్మించిన ఇల్లు 2వ అంతస్తు 3 BHK ఇల్లు అమ్మబడును. (No Brokers). ✆ 94902 71989.

PLOTS FOR SALE
తిరుచానూరు పాదుక కళ్యాణ మండపం తూర్పున ఎదురుగా తూర్పు దక్షిణం రోడ్డు కలిగిన కార్నర్ ప్లాటు 135 అం. అమ్మబడును. సంప్ర: 99088 77955.

తిరుపతి ద్వారకా నగర్, Opp.S.V.అగ్రికల్చర్ కాలేజీ వద్ద 47x62=80 అం.(నార్త్ ఈస్ట్ కార్నర్) & 47x92=120అం.,నార్త్ ఫేస్ Plot అమ్మబడును. ✆ 89703 33399.

తిరుపతి, రామచంద్రాపురం దగ్గర తక్షణ గృహ నిర్మాణానికి అనువైన తుడ అప్రూవల్ ప్లాట్స్ 42 అంకణాలు కేవలం రూ. 15,45,000 మాత్రమే. ✆ 99660 66111.

TOLET
తిరుచానూరు, పెరుండేవినగర్‌లో లాజా ఐస్ ఫ్యాక్టరీ వెనుక అన్ని సౌకర్యములు, 24 గం. నీరు, 2BHK, 1st Floor అద్దెకు కలదు. శాఖాహారులకు మాత్రమే. 8500991708.

Office for Rent, Tirupati, Bairagi patteda, Opp.Padmavathi Park, 2nd Floor, East Facing, above KPN Farm Fresh. Cell: 94485 13646.

Home Stayతిరుపతి-రేణిగుంట రోడ్డులో పోస్టల్ కాలనీ 4th క్రాస్‌లో నిర్మితమైన 4 అంతస్తుల భవనము 1809 చ.అ. గ్రౌండ్ ఫ్లోర్ తో సహా ఇవ్వబడును. 7396378026.

WANTED
Individual House Required. తిరుపతి నగరంలో Tuda Approved ప్రాంతంలో Individual House/Buildingకావలెను. అమ్మకమునకు ఆసక్తిగలవారుసంప్ర:7674821457.

BUSINESS SERVICE

BUSINESS OFFER
గార్మెంట్ & ఫుట్‌వేర్ ప్రాడక్ట్స్ కొరకు డిస్ట్రిబ్యూటర్లు కావలెను. ఆసక్తి, ఆర్థిక స్తోమత కలిగినవారు సంప్రదించగలరు. వాట్సాప్: Ph: 9492251262

మీరు లాభదాయకమైన వ్యాపారాన్ని ప్రారంభించండి, లేడీస్ శానిటరీ ప్యాడ్, బేబి డైపర్ మెషిన్, ప్లాస్టిక్ ఉద్యోగ్ స్థాపించండి, బైబ్యాక్ అగ్రిమెంట్‌తో (ప్రభుత్వంచే ఆమోదించబడినది) సంప్ర॥ 8376001873, 96430 10487, 8376089771, 011-25920179

TOURS & TRAVELS
సరస్వతి నది పుష్కర సందర్భముగా చార్‌ధామ్ యాత్ర ది.07.05.2025, ది. 20.05.2025, 3 A/C శ్రీలంక యాత్ర 7 రోజులు ది.25.04.2025 ST ట్రావెల్స్. సంప్ర: 8686055766, 9885853240

Wanted

Wanted to work as Computer Operator Cum Receptionist (M/F) in Reputed Institute at Prakasam Road, Tirupati, Contact Immediately. ✆ 9866726526.

సెక్యూరిటీ గార్డ్ కావలెను. తిరుపతిలో పనిచేయుటకు గార్డ్స్ కావలెను. జీతం: 10,000 -12,000, సంప్రదించండి : 8125223207, 7386263700.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో తిరుపతి, పాకాల, నాయుడుపేట, రాజంపేట పరిసర ప్రాంతాలలో రెసిడెన్షియల్ ప్లాట్స్‌ని మార్కెటింగ్ కొరకు ఏజెంట్స్ కావలెను. 9963826079.

చిత్తూరు నందు 70సం.ల మహిళకు వంటపని & ఇంటిపని చేసి తోడుగా ఉండు 40 సం.లు పైబడిన మహిళ కావలెను. ఉచిత భోజనం, వసతితో తగిన జీతం ఇవ్వబడును.9032379045.

Wanted Experience Teachers for High School Section Sub: Physics, Biology Worked at Tirupati. ✆ 99660 52499, 88012 77691.

మహిళలు వంట పనికి మరియు ఇంటిపనికి కావలెను. తిరుపతి నందు మంచి జీతము, వసతి మరియు భోజన సౌకర్యం కల్పించబడును. వెంటనే సంప్రదించండి: 90636 12397.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ : 20K. Ph: 8977639662, 8977639663

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15 వేలు - 40వేలు,ఫ్రీ రూం+భోజనం. HYD.8317512185

తిరుపతిలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు 10 సం. అనుభవం గల అకౌంటెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 96760 22100.

Wanted Male or Female Maths Tuition Teacher upto 10th Class (Salary 3K to 4K) Timing: 6.00 P.M to 8.30 P.M, S.S.Tuition, Railway Colony, Tirupati, ✆7989073897.

Wanted Urgent Techpicians in Security Systems Resetting Break Opens, Qul: ITI/ Diploma, Age: 25+, Gender Males, Freshers Also Accepted. 91543 59602

Looking for 1-4yrs Sales and Marketing experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Contact: 9494998833.

Lady Staff for Abroad Education Consultancy Q: B.Tech/ Degree, Sal: upto 15k, Good Comm. Skills, Exp./ Freshers. Cont: 81256 82552

విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోర్ డ్రైవర్స్-3, హెల్పర్-5, 30 సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 91771 77244

రియల్ ఎస్టేట్ Co. HYD, కోకాపేట్, శంకరపల్లిలో విల్లాస్/ప్లాట్స్ సేల్స్‌కై మార్కెటింగ్ Exe. జీ+కమీషన్+ 2వీలర్+రూం+భో ఫ్రీ. Age: 30, నె. లక్ష రూ. ఫ్రెష్/Exp. 7416396781


సత్యంహోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp.స్త్రీ/పురుషులు/నర్సులు కావలెను. జీతం:25000/-నుండి 30,000/- వరకు ఇవ్వబడును.Hydలో ట్రిప్స్ నుండి సంక్రాంతి వరకే ఈ ఆఫర్ Ph: 8019117633/ 6302532832

శ్రీకాళహస్తి ఏర్పేడు దగ్గర స్టీల్ ఫ్యాక్టరీ నందు పని చేయుటకు సెక్యూరిటీలో అనుభవం కల్గిన సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ (ASO) అర్జెంట్‌గా కావలెను. అర్హత: ఇంటర్ to డిగ్రీ, Age: 25 to 45సం॥లు లోపు జీతం: 24,000/-, 4వీక్లీ ఆఫ్,PF+ESI+ ఫ్రీరూమ్ కలదు.వివరములకు సంప్రదించండి:9491109999, 7093845899.

మహిళలా ఉద్యోగులు తిరుపతిలోని ఆఫీస్ నందు ఆఫీస్ అసిస్టెంట్, రిసెప్షనిస్ట్ మరియు ఇతరులుగా పనిచేయుటకు కావలెను. ఆకర్షణీయమైన జీతం, భోజనం మరియు వసతి సౌకర్యం కలదు. ✆ 90636 12397.

రామకృష్ణ ఓల్డేజ్ హోం (విజయవాడ బ్రాంచ్) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు / పేషంట్ల సేవకు వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్. భో+ వసతి +జీతం: 15-18000/- ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 95420 47788, 92814 52843

రామకృష్ణ ఓల్డేజ్ హోం (హైదరాబాద్ బ్రాంచ్) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు / పేషంట్ల సేవకు వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్. భో+ వసతి +జీతం: 16-18000/- ఏజెంట్లకు 5 వేలు కమీషన్. ✆ 91332 71122, 95534 61177



సాక్షి హెల్త్‌కేర్

CARDIOLOGY
డా॥వి.వెంకటరమణ,M.D,D.M(కార్డియాలజీ).ప్రముఖగుండెవైద్యనిపుణులు,సంపూర్ణ గుండె చికిత్స,2Dఎకో,చిన్నపిల్లలగుండెస్కానింగ్,ఆంజియోగ్రామ్,ఆంజియోప్లాస్టీ,వెంటిలేటర్ సదుపాయం,24గం॥ఇంటెన్సివ్ కేర్‌సదుపాయం. APSPDCL,గవర్నమెంట్ఉద్యోగస్తులకు రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర:వెంకటరమణ గుండె &మెటర్నిటీహాస్పిటల్,10-3-206/ఎ3/ఎ,రెడ్డి&రెడ్డి కాలని,తిరుపతి,9490109100,0877-2258183

CHEST PHYSICIAN
డా॥గండికోట గురుప్రసాద్, MD (చెస్ట్) ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు, ఉబ్బసము,న్యూమోనియా,టి.బి.చూడబడును.సంప్ర:శ్రీసన్‌షైన్‌హాస్పిటల్,(రిలయన్స్ ఫుట్ ప్రింట్ ప్రక్కన) K.T. రోడ్డు, తిరుపతి,8099937393, 8099937392.

డా॥వి.తిరుమల,MD(చెస్ట్)శ్రీజాగన్నాథ్‌ఆలెర్జీ&చెస్ట్‌హాస్పిటల్,శ్వాసకోశవ్యాధులనిపుణులు.ఆస్తమా,ఆయాసం,దెమ్ము,దగ్గు,TB,కోవిడ్‌సమస్యలకుసంప్రదించండి.ఖాదీకాలనిమెయిన్‌రోడ్డు,తిరుపతి, 9441174811.

డా॥ఎస్.సుబ్బారావు,MD(చెస్ట్)ఊపిరితిత్తుల వ్యాధులనిపుణులు. 24గం. అత్యవసర కేసులు, రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V.అలెర్జీ & చెస్ట్‌హాస్పిటల్.DBRరోడ్డు,1వరైట్‌క్రాస్,నారాయణ కాలేజీ వెనుక,TPT, 0877-2254208, 7416110259.

DIABETALOGIST
Best diabetes Physician in Tirupati, Reva Diabetes Clinic, Dr.Rekha Kattula,MBBS,DFM(UK) F.Diab (Msc Diabetes UK). Call: 6301632678

DIAGNOSTIC CENTER
మెడిలైఫ్ డయాగ్నొస్టిక్ సెంటర్, రెడ్డి&రెడ్డి కాలని, తిరుపతిలో అన్నిరకాల మాస్టర్‌హెల్త్‌చెకప్,డయాబెటిక్ ప్యాకేజీలు,థైరాయిడ్,లివర్,కిడ్నీ,జ్వరాలకు హార్మోన్లు,విటమిన్లు,రక్త,మూత్రపరీక్షలు,డిజిటల్ ఎక్స్‌రే, ఇసీజీ,అల్ట్రాసౌండ్‌స్కాన్,2Dఎకో,బయాప్సీ,డయాబెటిక్‌ఫుట్‌పరీక్షలసదుపాయంకలదు. 9666138962

EYE CARE CENTRE
డా.P.A.S.చలపతిరెడ్డి ,MS(Oph).డా. I.Thanusha M.S(Oph), సప్తగిరి ఐ కేర్ సెంటర్, TML Bypass Rd,TPT.కంటి వైద్యనిపుణులచే కంటిపరీక్షలు,ఆపరేషన్లు&జర్మన్ టెక్నాలజీతోపవర్ అద్దాలు వాడుతున్న వారికి లాసిక్ లేజర్ చికిత్సచేయబడును.వీరు(మధురై),Bangalore,Hyd, చెన్నైలోప్రత్యేక శిక్షణపొందినారు.(Govt.Empo's కురీఇంబర్స్‌మెంట్Insurance &(EHS)ఆరోగ్యశ్రీ 2280488,9849012366,Time:9.30A.M-9P.M.

NEUROLOGIST
డా.కె.నిరంజన్‌బాబు,M.D(Med),D.M(Neuro)పక్షవాతం(Strokes),I.C.U(24hrs)ఫిట్స్(మూర్ఛ)తలనొప్పి,మైగ్రేన్,తలతిరుగుట,తిమ్మిర్లు,మెడ,నడుము,కండరాలనొప్పులు.సంప్ర: సాయినారాయణ న్యూరో&మెటర్నిటీ సెంటర్, DBR హాస్పిటల్ వెనుక,కొర్లగుంట,తిరుపతి, ✆ 9494403825.

డా॥M.సుధాకర్‌రావు M.D(Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును. సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి,0877-2250600,9949916060.

RHEUMATOLOGY
డా.వి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045.



నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact
9705444178
9951602970

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు ఎటువంటి ధృవీకరణ లేనివి. వాటిని క్షుణ్ణంగా పరిశీలించుకుని పాఠకులు ప్రతిస్పందించవలెను. మా పాఠకులకు కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంకు అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.